# ఆమె కథ ★

రచన: శ్రీ కేక్.

సన్నగా ఏడుస్తోంది. సన్నని రాగాన్ని పెంచుతూ ఏడుస్తోంది. కంటినుండి కారే కన్నీళ్ళను తన పైట కొంగుతో వొత్తుకొంటూ ఏడుస్తోంది. వెక్కి వెక్కి ఏడుస్తోంది, కుమిలి కుమిలి ఏడుస్తోంది. మనసులోనున్న దుఃఖాన్ని అణచుకొంటూ ఏడుస్తోంది. ఇక తను గడప బోయే జీవితమే దుఃఖమయం. తనని ఈ పరిస్థితుల్లో బ్రతక మని శాసించిన దేవుణ్ణి మనసులో నిందించుకొంది. ఇక ఎవరిని నిందించినా తన జీవితానికి వెలుగురాదు. సర్వం అంధకారమే తన జీవితం.

గోడ గడియారం పదిగంటలు కొట్టింది. బల్లకంతం మీద ఏడుపును ఆపుకొని బాత్‌రూంలోకి పోయి ముఖాన్ని శుభ్రపరచుకొంది. ఫ్లాస్కులో నున్న టీని కప్పులో పోసుకు త్రాగింది. కిటికీ తలుపులు తీసి బయటకు చూచింది సునీత.

బయట వెన్నెల పిండారబోసి నట్లుగా వుంది. చలి థంచేస్తుంది. మంచు విపరీతంగా కురుస్తోంది. వీధిలో అక్కడక్కడా చలిమంటలు వేసున్నాయ్. నూతన సంవత్సరపు వాతావరణం ఎంతో శోభాయమానంగా వుంటుంది. కానీ, ఇక తన జీవితానికి రమ్మన్నా రాదు శోభాయమానం.

♦ ♦ ♦

ఇప్పుడు తను మొగుడు చచ్చిన ముండ. చేతికి గాజులవసరం లేదు. తలకి పూలవసరం లేదు. మెడకు ఆభరణాల ప్రసక్తే లేదు. రంగురంగుల చీరల అవసరం లేదు. కానీ, ఒకే రంగు తన జీవితమంతా వాడాలి. అదే తెలుపు. తన కిప్పుడు అర్థమయ్యింది అసలు తెలుపు రంగు ఎందుకు వాడతారో అని. మనసులో కోర్కెలన్నీ కడిగివేయాలనే తెలుపురంగు వాడతారు. సినిమాలుండవు, షికార్లుండవు, గుడిలో లింగంలా యింట్లోనే పడుండాలి.

కిటికీ తలుపులు వేసేసి యింట్లోకొచ్చి ప్రక్కవేసు కొంది. వెలుగుతున్న దీపాన్ని ఆర్పి నిద్రకు ఉపక్రమించింది కానీ, నిద్ర పట్టనంటుంది ఎంత ప్రయత్నించినా. తన మనస్సులోని ఆలోచనలు ఈగల్లా తిరుగుతూ ముసురు కొంటున్నాయి.

ఇక జరగబోయే రోజులు తనకు ఎలా గడుస్తాయో! భర్త వున్నప్పుడు కూడా సుఖాన్ని నోచుకోలేక పోయింది. కానీ, ఈ నాడు తన బ్రతుకు చుక్కాని లేని నావలా తయారైంది.

అత్తమామలు తనని పట్టించుకోరు. వున్న ఒక్క మరిదిమాత్రమే తనతో మనిషిగా చూస్తాడు. అయినా తన భర్త అంత హఠాత్తుగా పోతారని ఎవరికి తెలుసు! కనీసం తనదంటూ ఒక్క పైసాకూడా మిగల్చలేక పోయారు. తన మనస్సులో తన దురదృష్టాన్ని నిందించు కొంది సునీత.

♦ ♦ ♦

'అత్తయ్యా! ఆయన పోయి ఈ రోజుకి సంవత్సర మైంది' సునీత మాటలు వెలితిగా వున్నాయి.

'అయితే ఏం చేయమంటావ్?' సునీత వైపు కొర కొర చూచింది ఆమె అత్తగారు.

'ఆయనకి సంవత్సరీకం చేయాలి'

'కానీ, నా దగ్గర మాత్రం డబ్బులేవు. ఎవరిని ముష్టడిగి చేయించుకొంటావో చేయించుకో. నీకు పూటకి తిండిపెట్టటం గాక సాళ్ళాయి దొక్కటే?'

'అంతమాట అనకండి. నాకు నా అనే వాళ్ళు లేరని తెలిసీ కదా ఇలా మాట్లాడుతున్నారు'

'ఎవరైన నవ్వుతారు నీకు నా అనే వాళ్ళు లేరంటే!'

'ఏమిటో అత్తయ్యా! మీ మాటలు ఈ రోజు చాలా విచిత్రమనిపిస్తున్నాయ్!'

'నాకొక్కర్తికే విచిత్రం అన్పించడం ఏమిటి, వీధి వీధల్లా గుప్పుమంటుంటేను'

'ఏమని?'

'నీ మరిదితో నీవు...'

'ఇంక చెప్పకండత్తయ్యా!' ఒక్కసారిగా స్థాణువై పోయింది సునీత. ఆ క్షణంలో తనకు నోటి మాట రాలేక పోయింది.

'అలా ఊహించకండత్తయ్యా! అది చాలా పాపం. నా మరిది ఎవరండత్తయ్యా. మీ కొడుక్కాడు' సునీత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయ్.

'నా కొడుకు కాబట్టి అందరూ నన్నాడిపోసుకొంటున్నారు. ఏది ఏమైనా నీ జాగ్రత్తలో నీవుండు. మరోసారి తెలిసిందంటే నీకు గుండు కొట్టిస్తానో నీకే తెలియదు' విరుచుకు పడింది సునిత మీద ఆమె అత్తగారు.

'అత్తయ్యా! నన్ను పీక నులిమి చంపండి కాని, అన్యం పుణ్యం ఎరుగని మా ఇద్దరి మధ్య అలాంటి అభాండాలు వేయకండి. వదినకు మరిది కొడుకుతో సమానం. అలాంటిది అన్నీ తెలిసుండే మీరు మాపై నిందావాక్యాలు పలుకుతున్నారంటే అది సమంజసంగా లేదు' వెక్కి వెక్కి ఏడ్చింది సునిత. తన భర్త బ్రతికుంటే తనకీ దురవస్థ తప్పేదేమోననుకొంది.

'ఇదిగో సునితా! ఆఖరిసారిగా చెప్తున్నాను. నీ తలలో పేనుగాని వాడిని నీ వాడిగా చేసుకోవాలనుకొంటున్నావ్. అదేం కుదరదు. వాడు కనబడినప్పుడల్లా మౌనంగా వుండు. నేను బజారుకు పోతున్నాను. ఇల్లు జాగ్రత్త!' బజారుకు బయల్దేరింది ఆమె అత్తగారు.

'అలాగేనండి అత్తయ్యా! మీ ఆజ్ఞను శిరసావహిస్తున్నాను మా అతని సంవత్సరీకం మాట' పైట కొంగుతో కన్నీళ్ళను తుడుచుకొంటూ అంది సునిత.

'చెప్పాను గదా! డబ్బులు నా దగ్గర లేవని'

'అలాగంటే ఎలాగ అత్తయ్యా! వారు లోకంలో లేకపోయినా అతను మనం పెట్టేవాటి గురించి ఎదురు చూస్తూవుంటారు అత్తయ్యా! నా ధర్మం మీకేం తరాయితను కాదుగదా! మీ అభిప్రాయమే దయచేసి...' చేతులెత్తి దండం మొక్కింది అత్తగారికి సునిత.


కాని, ఆమెలో కనికరమన్నది ఏకోశాన్నా లేదు. కోడలు మాటలు వినిపించుకోకుండా బజార్లోకి పోయిందావిడ. తను అర్థించడానికి ఒక మామగారు మాత్రం మిగిలిపోయారు. ఆయన దగ్గరకు వెళ్ళక తప్పిందికాదు సునితకు.

'మామయ్యగారూ! ఈ రోజు...' సునిత వాక్యం పూర్తికాకముందే అందుకొన్నాడతను.


SKM/SKP MULTISTAGE
CENTRIPETAL PUMPS

For Domestic & Industrial purposes

SIZES BUILT: 3/4" x 3/4, 1" x 1", 1 1/2" x 1 1/2, 2" x 2"



Grams: FRACTIONAL Phone: 24909

S SKP M

SREE KRISHNA
FOUNDRY

PAPPANAICKENPALAYAM, AVANASHI ROAD, COIMBATORE-641037

'తెలుసమ్మా! ఈ రోజుకి అన్నాయి పోయి సంవత్సరమైంది. సంవత్సరీకం చేయాలి. కాని, ఈ ఇట్లో నా కుండే స్థానం నీకు తెలుసు కదమ్మా. నేనేమి నీకు సహాయం చేయలేని అసమర్థుడను. నన్ను మరి విసిగించకమ్మా!' అతని కంటినుండి కన్నీటి ముత్యాలు జారడం సునీతకు చాలా బాధ అనిపించింది.

'అది కాదండి మామయ్యగారూ! ఈరోజు అతనికి సంవత్సరీకం చేసి పిండ ప్రదానం చేయకపోతే అతని మనస్సుకు శాంతుండదట!'

'అవునమ్మా! నీకేమీ సహాయం చేయలేని ధంధుడనమ్మా!' [illegible] యేడ్చారు.

ఇంట్లో ఎవరిని అర్థించిన తనగోడు వినేది లేనట్లుగా వుంది. మామగారి నుండి నిష్క్రమించింది.

గదిలో మరిది చదువుకొంటున్నాడు. ఏక దీక్షతో. అతని చదువుకు ఆటంకం కలిగించరాదనుకొంటూ పెద్ద పెద్ద అంగలు వేసుకొంటూ ఇంటిలోకి పోబోయింది సునీత.

'ఏమండీ వదినగారూ!' మరిది పిలుపుకు వెళ్తున్న సునీత ఆగక తప్పింది కాదు.

'ఏమయ్యా చంద్రం పిల్చావా?'

'అవునండి వదినా పిల్చాను'

'ఎందుకయ్యా!'

'ఏమీ లేదు ఈ రోజెందుకో నా దగ్గర ముభావంగా వున్నారు'

'నవ్వు కారయ్యా. నువ్వు నా మరిదివి. మరిది కొడుకుతో సమానం. అలాంటిది నీ దగ్గర ముభావం ఎందుకయ్యా!'

'మీరేదో దాస్తున్నారు'

'దాయటానికి నా దగ్గర ఏంతలేమీ లేవు ఈ రోజుకి మీ అన్నయ్యగారు పోయి సంవత్సరమైంది. సంవత్సరీకం చేయాలి. నా చేతిలో పైసా లేదు పిండ ప్రదానం చేయకపోతే అతని ఆత్మకు శాంతుండదు. అతని ఆత్మ మనచుట్టూ పరిభ్రమిస్తూనే వుంటుంది'

వదిన మాటలకు బరువుగా నిట్టూర్పు వదిలాడు చంద్రం.

'అమ్మ నడగపోయారా?' వదిన వైపు సూటిగా చూస్తూ అన్నాడు.

'మీ అమ్మగారిని అడిగితే నా దగ్గర పైసా అయిన లేదని మొండికెత్తి బజారుకు షాపింగ్‌కు పోయారు. మీ నాన్నగారినడిగితే నేనేం సహాయం చేయలేని అసమర్థుడనమ్మా! నన్ను వేధించకమ్మా! అంటూ కళ్ళమ్మట కన్నీరు కార్చారు మీ అన్నయ్యగారి ఆత్మకు శాంతి చేకూర్చ లేనందుకు నా మనస్సులో బాధ వస్తూంది' సునీత దుఃఖాన్ని ఆపుకోలేక పోయింది.

'వదినగారూ! అన్నయ్య పోయి సంవత్సరమై పోయిందా?' తను చదువుతున్న పుస్తకాన్ని మూస్తూ వదినను అడిగాడు చంద్రం.

'అవునయ్యా చంద్రం'

'ఎంత వేగరంగా తిరిగిపోయిందండి సంవత్సరం'

'అవునయ్యా చంద్రం! అరునూరైన నూరు ఆరైన కాలచక్రం తనపని తను నిర్వహించుక పోతూంది. దాన్ని ఎవరూ ఆపలేరు'

'వదినగారూ! మాటల్లో మర్చాను అడగడం'




శ్రీ లక్ష్మి
వెట్ గ్రైండర్స్
★
గత 20 సంవత్సరాల నుంచీ
ప్రసిద్ధి చెందినది.

'ఏమిటది?'

'ఏమీలేదు. కొన్ని క్షణాల క్రితం మా అమ్మ మీ మీదేదో దుమ్మెత్తి పోస్తున్నట్టుగా వుంది'

'అవునయ్యా! నువ్వుగాని విన్నావా?'

'వినే వోపిక నాలో లేకపోయింది. పరీక్షలు దగ్గర రావడం నా చదువేదో నేను చదువుకు పోతున్నాను'

'విన్లేదుకదా! రక్షించావ్' మనసులో అనుకొంది సునిత.

'ఒకవేళ వింటే...?' ఆశ్చర్యంగా అడిగాడు తన వొదినని చంద్రం.

'వినినా ఫర్వాలేదు లేవయ్యా! మీ అమ్మగారు ఆడే మాటలన్నీ లోక విరుద్ధంగా వుంటాయని నీకు మాత్రం తెలీదా ఏమిటి?'

'తెలుసు లెండి. మీ మాటలను బట్టి చూస్తే మా అమ్మ మిమ్మలను అనరాని మాటలతో చిత్రవధ చేసిందన్న మాట'

ఆ క్షణంలో తన తల్లి మీద ఉనకెంతో అసహ్యం వేసింది చంద్రంకు.

అవన్నీ ఎందుకయ్యా! నీ పరీక్షలు దగ్గర పడుతున్నట్టుగా వున్నాయ్ చదువుకో' మాటలను మార్చేసింది సునిత.

'ఈ ఇంటిలో బుద్ధిగ చదువుకోమంటుంన్నది మీరే నండి వదినా! మీరు ఎంత మంచి వారండి. కాని, మీ మంచితనం మా అన్నయ్యకు ప్రాప్తిలేక పోయింది.' తన వొదినను చూస్తూ పొర్లుకొస్తున్న దుఃఖాన్ని దిగ మ్రింగు కొన్నాడు చంద్రం.

'చంద్రం! ఏడవకు. మీ అన్నయ్య బ్రతికున్నప్పుడైనా సుఖపెట్టలేని దరిద్రపురాలును'.

'అంత మాటనకండి వదినగారూ! మిమ్మలను పెళ్ళి చేసుకొన్న తరువాత కొంతకాలమైనా సుఖం అనుభవించగలిగాడు'

'సుఖపెట్టడం అంటే నవ్వొస్తోందోయ్. మీ అమ్మ పిసినారి తనానికి చాలీచాలని అన్నం మెతుకులతో దినాలను వెళ్ళబుచ్చేవాయ్. అవన్నీ ఎందుకులే నువ్వు బుద్ధిగా చదువుకో నేను తులసిచెట్టుకు పూజ చేయాలి వస్తాను' అడుగు ముందుకు వేయబోయింది సునిత.


'వదినగారూ! ఆగండి మరి అన్నయ్య సంవత్సరీకం మాట?'

(7)

చిత్రావారి అపూర్వ సృష్టి!!

KISANI


మీ వ్యవసాయాభివృద్ధికి




కిసాని

* మోటార్లు * పంపులు
* పంపుసెట్లు * జెట్ పంపులు
* ఫ్రాక్షన్ హెచ్. పి. మోటారులు.

అత్యుత్తమమైనది.




: తయారించువారు :

Grams: "KISANI" Phone: 33159

Chitra Agencies

37, Souripalaym Road,

COIMBATORE-641 028.

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు
ఆధారపడునవి.
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
♦♦
గర్భపోషణకు సుఖ ప్రసవమునకు
గర్భ రక్షక
♦♦
వేవిళ్ళకు, మలబద్ధకమునకు
మాదీఫల రసాయనం
♦♦
ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి
సౌభాగ్య శొంఠి
♦♦
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు - 600 014.
ఏజెంట్లు :-
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)
విజయవాడ - సికింద్రాబాద్.

'ఏముందని'

తన వదినగారి నిరాశా పూరితమైన జవాబుకు కనికరం వేసింది చంద్రంకు. ఆ క్షణంలో తన వొదిన గారికి ఎలా అయినా సహాయం చేయాలనుకొన్నాడు.

'ఏముందని అనకండి. నా స్నేహితుడు సూర్యం వున్నాడు. వాడిని అప్పుగా అడిగితే లేదనడు. ఎంతో కొంతైన యిస్తాడు.'

'వద్దయ్యా చంద్రం! నువ్వు నాకోసమని అప్పు తెచ్చి తరువాత నిందలు పాలవకు'

'ఫర్వాలేదు లెండి వొదినా! నేను అప్పు తెస్తానన్నది మీ కోసం కాదు గదా! అన్నయ్య ఆత్మశాంతి కోసం.'

'నీవు తెచ్చే అప్పును తీర్చడానికి నాకు వేరే మార్గాలు లేవని తెలుసు కదా?'

'మీరు అందుకోసమా అప్పు తేవద్దంటున్నది. మీరు అమాయకులండి. అప్పు తెచ్చేది నేను గనుక తీర్చేది కూడా నేనవుతాను. నాకు ఉద్యోగం దొరకాక ఆ అప్పు నేను తీర్చక తప్పదు. ఈ మాత్రం సహాయం చేయలేనప్పుడు మీ మరిది కానులేండి!'

'చంద్రం! అంతమాట అనకురయ్యా! ఈ లోకంలో నీవు తప్ప నాకు వేరెవరున్నారు' ఉబికి వచ్చే కన్నీళ్ళను తన పైటకొంగుతో తుడుచుకొంది సునీత.

'మీరేం పెంగమాట కడొద్దు. అన్నయ్య కర్మకేం కావాలో చెప్పండి. వాటితో పాటు పంతులుగారిని కూడ పిలుచుకొస్తాను.'

'అలాగేనయ్యా! ఇదిగో ఈ చీటీ యిస్తున్నాను. ఈ చీటీలో వున్న దినుసులు తీసుకురా. పంతులుగారిని కూడ పిల్చుకొచ్చి' అని చంద్రం చేతికి చీటీని అందించింది సునీత.

'వదినగారూ! మీరంతా సిద్ధం చేసుంచండి మరో అర్ధగంటలో పంతులుగారితో సహా వచ్చేస్తాను' అని వీధిలోకి త్రోవతీశాడు చంద్రం!

వీధిలోకి పోతూన్న చంద్రంవైపు చూస్తూ 'మీ అమ్మ వచ్చేలోగ కర్మని జరిపించేయాలి తొందరగా వచ్చేసెయ్' అంటూ చంద్రానికి మనసులో కృతజ్ఞతలు తెల్పుకొంది సునీత.

(సశేషం)